కళ్లముందే కబ్జా..

నిర్మల్: 'ఏం అన్న.. మన నిర్మల్‌కు నీటి కష్టాలు రావొద్దని ఎప్పుడో రాజుల కాలంలో గొలుసుకట్టు చెరువులను తవ్వించారు. నాటి పాలకుల ముందు చూపు కారణంగానే ఇప్పటికీ మన నిర్మల్‌కు నీటికష్టమనేదే తెలియదు. అలాంటి బంగారంలాంటి చెరువులను దౌర్జన్యంగా కబ్జా చేస్తుంటే.. నేటి పాలకులు, అధికారులు ఏం చేస్తున్నట్లు..!? జలాశయాల మధ్య గొలుసుకట్టును తెంపేస్తుంటే.. చెరువుల గర్భాల వరకూ మట్టిని పోసి ఆక్రమిస్తుంటే.. తమాషా చూస్తున్నారా..!? నిర్మల్‌లో చెరువుల కబ్జాలను ఆపాలంటే హైడ్రానే రావాలా..!? కళ్లముందే నిబంధనలకు విరుద్ధంగా ఆక్రమిస్తుంటే జిల్లా అధికారులు అడ్డుకోలేరా..!? హైడ్రానే రావాలి.. నిడ్రానే ఏర్పా టు కావాలి.. అంటూ చేతులు కట్టుకు కూర్చుంటే.. మన చెరువులు కనుమరుగు కావడం ఖాయం..'అంటూ సగటు ని ర్మల్‌వాసి ఆక్రోశం వ్యక్తం చేస్తున్నారు. 'నీటి'వనరులను కాపాడాల్సిన అధికారు లే ఆక్రమణదారులకు వత్తాసు పలుకుతుంటే ప్రజలు చూసి తట్టుకోలేకపోతున్నారు.

- జిల్లాలో ఆగని చెరువుల ఆక్రమణ
- నిర్మల్‌లోనే అక్రమంగా అనుమతులు
- అధికారులే సహకరిస్తే.. ఆపేదెవరు?



పై చిత్రం జిల్లా కేంద్రంలో ప్రియదర్శినినగర్–మంజులాపూర్ మధ్య ఉన్న చిన్నరాంసాగర్ చెరువు. చుట్టూ విలువైన భూములు ఉండటమే ఈ చెరువు చేసుకున్న పాపం. ఈ చెరువును ఆనుకుని ఉన్న పట్టాభూములను కొన్న కొందరు బడాబాబులు క్రమంగా శిఖం భూమిలోకి చొచ్చుకు వెళ్లారు. ఎఫ్‌టీఎల్, బఫర్‌జోన్ ఇవేవీ జానా్త నహీ.. అన్నట్లు ఎక్కడైనా ప్లాట్లు చేస్తాం.. ఇళ్లు కట్టేస్తామన్నట్లు వ్యవహరిస్తున్నారు. ఇలాంటి వారికి సంబంధిత శాఖల అధికారుల నుంచి సహకారం ఉందన్న వాదనలూ ఉన్నాయి.

పక్క జిల్లాల్లో సీరియస్‌గా..

హైదరాబాద్‌లోనే కాదు, పక్కనున్న మంచిర్యాల జిల్లాలోనూ చెరువుల కబ్జాలను అధికారులు అడ్డుకుంటున్నారు. ఎక్కడా చెరువుల్లో ఆక్రమణలు ఉన్నా వెంటనే తొలగింపు పనులను చేపడుతున్నారు. ఇటీవల చెరువుల్లో అక్రమంగా నిర్మించిన షెడ్లను తీసేశారు. కానీ.. చారిత్రక చెరువులున్న నిర్మల్‌లో మాత్రం ఆక్రమణలను చూసీచూడనట్లు వ్యవహరిస్తున్నారు. మూడేళ్ల కిందట ఏకంగా హైకోర్టు చెరువుల రక్షణ చేపట్టాలంటూ జిల్లా అధికారులకు స్పష్టంగా ఇచ్చిన తీర్పునూ తుంగలో తొక్కేశారు.

పలుమార్లు ఫిర్యాదు చేసినా..

జిల్లా కేంద్రంలో చెరువుల కబ్జాలపై పలుమార్లు ప్రజావాణిలో, కలెక్టరేట్‌లో ఫిర్యాదులు చేసినా.. కలెక్టర్ సహా సంబంధిత అధికారుల నుంచి స్పందన రావడం లేదన్న ఆరోపణలు పెరుగుతున్నాయి. చెరువుల పరిరక్షణ కోసం ఇరిగేషన్, మున్సిపల్, రెవెన్యూ, పోలీసు తదితర శాఖలతో లేక్ కమిటీ ఉన్నప్పటికీ సమావేశాలకే పరిమితమవుతోందన్న విమర్శలు ఉన్నాయి. హైడ్రా తరహాలో నిడ్రా(నిర్మల్ డిజాస్టర్ రెస్పాన్స్ అండ్ అసెట్స్ మానిటరింగ్ అండ్ ప్రొటెక్షన్) ఏర్పాటు చేస్తారేమోనని ఆశిస్తున్న జిల్లావాసులకు ఎదురుచూపులే మిగులుతున్నాయి.

బడాబాబులకో న్యాయమా..

జిల్లాలో పెద్దలకో న్యాయం, పేదలకో న్యాయం అన్నట్లుగా ఉందన్న విమర్శలు వస్తున్నాయి. జిల్లా కేంద్రంలో నాయుడివాడలోని ఓ గల్లీలో ఎవరికీ ఇబ్బంది లేకుండా నాలాపై వేసుకున్న ఓ టేలాను తొలగించేందుకు పట్టుబట్టిన జిల్లా అధికారికి కళ్లముందే చెరువులు, నాలాలను దర్జాగా కబ్జా చేస్తుంటే కనిపించడం లేదా..!? అన్న ప్రశ్నలు వస్తున్నాయి. వ్యక్తిగతంగా తెలిసినవారైతే ఒకలా.. ఇతరులైతే మరోలా న్యాయం చేస్తారా.. అని ప్రశ్నిస్తున్నారు. ఇటీవల జిల్లాలో ఓ ఉన్నతాధికారి వ్యవహరించిన తీరుపై ఇలాంటి విమర్శలు వస్తున్నాయి.

సార్లు.. సైలెంట్..

ఓవైపు రాష్ట్రంలో ఇప్పటికీ చెరువులు, జలాశయాల ఆక్రమణలపై హైడ్రా దూకుడు కొనసాగుతున్నా.. జిల్లాలో మాత్రం అధికారుల నుంచి ఈమధ్య ఎలాంటి స్పందన కనిపించడం లేదు. హైడ్రా దూకుడును చూసి కొంత వెనుకడుగు వేసిన కబ్జారాయుళ్లు జిల్లా ఉన్నతాధికారుల నిర్లిప్తతతో మళ్లీ రెచ్చిపోతున్నారు. గతంలో ఇరిగేషన్, మున్సిపల్ అధికారులు పెట్టిన హద్దులను సైతం తొలగిస్తూ.. చెరువు భూ ముల్లోకి చొచ్చుకెళ్తున్నారు. ఇందుకు కొంతమంది సంబంధిత అధికారులు కూడా వారికి సహకరిస్తున్నారనే ఆరోపణలు వస్తున్నాయి.

క్లుప్తంగా

గణేశ్ కుటుంబానికి సాయం



ఆర్థికసాయం అందిస్తున్న మిత్రులు

లక్ష్మణచాంద: మండలంలోని మల్లాపూర్ గ్రామానికి చెందిన గణేశ్ దుబాయ్‌లో గుండెపోటుతో మృతి చెందాడు. దుబాయ్‌లో గణేశ్‌తో కలిసి పని చేసిన డ్రైవర్లు రూ.14,000 పోగు చేశారు. తమ మిత్రుల ద్వారా శనివారం గణేశ్ కుటుంబసభ్యులకు నగదు అందించి ఔదార్యం చాటుకున్నారు.

క్రీడా పరికరాలు అందజేత

సోన్:మండలంలోని న్యూవెల్మల్‌బొప్పారం జెడ్పీ ఉన్నత పాఠశాలలో 2009–10లో పదో తరగతి చదివిన పూర్వవిద్యార్థులు శనివారం పాఠశాలకు రూ.ఐదు వేల విలువైన క్రీడా పరికరాలను అందించినట్లు ప్రధానోపాధ్యాయుడు నాలం విద్యాసాగర్ తెలిపారు. అనంతరం వారికి ధన్యవాదాలు తెలిపారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు, పూర్వవిద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

ఆశ్రమ పాఠశాల తనిఖీ



పరిశీలిస్తున్న ఎంపీడీవో అబ్దుల్ సమద్

తానూరు: మండలకేంద్రంలోని ఆశ్రమ పాఠశాలను శనివారం ఎంపీడీవో అబ్దుల్ సమద్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. పరిసరాలు, రికార్డులు పరిశీలించి.. పలు వివరాలు తెలుసుకున్నారు. విద్యార్థులకు నాణ్యమైన విద్య, మెనూ ప్రకారం భోజనం అందించాలని సిబ్బందికి సూచించారు. ప్రధానోపాధ్యాయుడు శ్రావణ్, ఉపాధ్యాయులు తదితరులు ఉన్నారు.

పుస్తకాలు పంపిణీ

భైంసారూరల్: మండలంలోని పెండ్‌పెల్లి గ్రామ ప్రాథమికోన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయుడు అమృతం సొంత ఖర్చులతో 25 మంది విద్యార్థులకు గురుకులంలో ప్రవేశం కోసం అవసరమైన మెటీరియల్‌ను అందించారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు గోపాల్, వీడీసీ సభ్యులు రాయిరాజు, సుధాకర్‌రెడ్డి తదితరులు ఉన్నారు.

ఘనంగా భీమన్న జాతర

కుంటాల: మండలంలోని లింబా(కె) గ్రామంలో శనివారం ఘనంగా భీమన్న జాతర నిర్వహించారు. ముదిరాజ్ సంఘ సభ్యులు పూజలు చేసి బండారి బసంతతో జాతర ప్రారంభించారు. భీమన్న గదలను ఊరేగింపుగా తీసుకెళ్లారు. ఆలయ కమిటీ ఆ ధ్వర్యంలో అన్నదానం చేశారు. ముదిరాజ్ సంఘ సభ్యులు మెల్ల సాయిలు, లింగయ్య, నరేందర్, రాజు, అనిల్‌కుమార్, తిరుపతి, రామ్మోహన్, గణపతి, సాయిలు, తదితరులు పాల్గొన్నారు.

బెల్టుషాప్‌పై పోలీసుల దాడి



పట్టుకున్న మద్యంతో ఎస్సై, కానిస్టేబుళ్లు

నర్సాపూర్(జి): మండలంలోని కుస్లి గ్రామంలో బెల్ట్‌షాప్‌పై శనివారం రాత్రి పోలీసులు దాడి చేశారు. రూ.9336 విలువైన 8.360 లీటర్ల మద్యం స్వాధీనం చేసుకొని బెల్ట్‌షాప్ నడుపుతున్న వ్యక్తిపై కేసు నమోదు చేసినట్లు ఎస్సై హన్మాండ్లు తెలిపారు.

వైద్యశిబిరం

కుంటాల: మండలంలోని అందాకూర్‌లో శనివారం కల్లూరు సన్నిధాన్ హాస్పిటల్ ఆధ్వర్యంలో ఉచితవైద్య శిబిరం నిర్వహించారు. సిబ్బంది బీపీ, షుగర్ పరీక్షలు నిర్వహించి మందులు పంపిణీ చేశారు. ప్రతి ఒక్కరూ వ్యక్తిగత పరిశుభ్రత పాటించాలని వైద్యురాలు దివ్యశ్రీ సూచించారు. నిర్వాహకులు రజనీకాంత్, గ్రామపెద్దలు పాల్గొన్నారు.

పరామర్శ

లక్ష్మణచాంద: హైదరాబాద్ నిమ్స్‌లో చికిత్స పొంది ఇంటికి వచ్చిన లక్ష్మణచాంద మాజీ సర్పంచ్ ముత్యంరెడ్డిని శనివారం పలువురు మండల నాయకులు పరామర్శించారు. పరామర్శించిన వారిలో నిర్మల్ ఏఎంసీ వైస్ చైర్మన్ ఈటెల శ్రీనివాస్, మండల మాజీ అధ్యక్షుడు సరికెల గంగన్న, పలువురు నాయకులు ఎర్ర ముత్యం, సాయన్న, రవి తదితరులు ఉన్నారు.

వీధి నాటకానికి స్పందన

ఖానాపూర్: పట్టణంలోని శాంతినగర్ చౌరస్తాలో శనివారం రాత్రి తిమ్మాపూర్, ఖానాపూర్ మున్నూరుకాపు సంఘం ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన వీధి నాటకానికి స్పందన వచ్చింది. మంచిర్యాల జిల్లా భీమారం మండలం కాజిపల్లి గ్రామానికి చెందిన గోత్రాల కళాబృందం భక్త ప్రహ్లాదుడి కథ వివరించారు. వీధి నాటకం తిలకించేందుకు పట్టణవాసులు తరలివచ్చారు. బుడ్డర్‌ఖాన్ కామెడీ అందరిని అలరించింది.

సత్యసాయి బాబా జయంతి



విద్యార్థినికి బహుమతి అందిస్తున్న జగన్మోహన్

నిర్మల్‌టౌన్: జిల్లాకేంద్రంలోని ప్రభుత్వ విశ్రాంత ఉద్యోగుల సంఘ భవనంలో సత్యసాయి సేవా ట్రస్ట్ ఆధ్వర్యంలో శనివారం సత్యసాయిబాబా జయంతి నిర్వహించారు. ఈసందర్భంగా సత్య సాయి బాబా చిత్రపటానికి ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం ఏర్పాటు చేసిన వ్యాసరచన పోటీల్లో ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు బహుమతులు అందజేశారు. కార్యక్రమంలో సాయిదీక్ష సేవా సమితి అధ్యక్షుడు జగన్మోహన్‌రెడ్డి, విశ్రాంత ఉద్యోగుల సంఘం జిల్లా అధ్యక్షుడు లింగన్న, భక్తులు పాల్గొన్నారు.

నర్సాపూర్(జి): మండలకేంద్రంలోని కేజీబీవీలో శనివారం శ్రీ సత్యసాయి సేవాట్రస్ట్ ఆధ్వర్యంలో 'మనీ కమ్స్ అండ్ గోస్–మొరాలిటీ కమ్స్ అండ్ గ్రోస్'అనే అంశంపై విద్యార్థులకు వ్యాసరచన పోటీలు నిర్వహించారు. తెలుగు మీడియంలో పదోతరగతి విద్యార్థులు ప్రథమస్థానంలో డి.సాయిప్రియ, ద్వితీయ స్థానంలో ఎస్.ఐశ్వర్య, తృతీయ స్థానంలో జి.అక్షయ (తొమ్మిదో తరగతి), ఇంగ్లీష్ మీడియంలో ప్రథమ స్థానంలో కె.ప్రతిభ (పదోతరగతి), తొమ్మిదో తరగతి విద్యార్థులు ద్వితీయ స్థానంలో ఆర్.రక్షిత, తృతీయ స్థానంలో ఎం.గాయత్రి నిలిచారు. కళాశాల స్థాయిలో తెలుగు మీడియంలో ఎంపీసీ ద్వితీయ సంవత్సరం చదువుతున్న జి.అర్చన ప్రథమ, ద్వితీయ స్థానంలో సీహెచ్.అరుంధతి, తృతీయ స్థానంలో ఎం.స్పందన, ఇంగ్లీష్ మీడియంలో ప్రథమ స్థానంలో ఎం.రాజేశ్వరి, ద్వితీయ స్థానంలో ఎస్.కీర్తన, తృతీయ స్థానంలో ఎం.రక్షిత బహుమతులతోపాటు ప్రశంసా పత్రాలు అందుకున్నారు. విద్యార్థినులను ఎస్‌ఓ వీణ, ఉపాధ్యాయులు అభినందించారు.



నర్సాపూర్(జి): బహుమతి, ప్రశంసా పత్రాలతో కేజీబీవీ విద్యార్థినులు

మున్నూరుకాపులు ఐక్యంగా ఉండాలి



మాట్లాడుతున్న మున్సిపల్ చైర్మన్ ఈశ్వర్

నిర్మల్‌టౌన్: మున్నూరుకాపులు ఐక్యంగా ఉంటూ సంఘం బలోపేతానికి కృషి చేయాలని మున్సిపల్ చైర్మన్ ఈశ్వర్ అన్నారు. శనివారం జిల్లాకేంద్రంలోని సోఫీనగర్‌లో నిర్మల్ మున్నూరుకాపు మిత్ర మండలి కన్వెన్షన్‌హాలులో జిల్లా మున్నూరుకాపు సంఘం సన్నాహక సమావేశం నిర్వహించారు. వచ్చే నెల10న మున్నూరుకాపు సంఘం జిల్లా ఎన్నికలు నిర్వహిస్తున్నట్లు పేర్కొన్నారు. కార్యక్రమంలో మున్నూరుకాపు మిత్రమండలి అధ్యక్షుడు పుప్పల రమేశ్, ఖానాపూర్ మున్సిపల్ చైర్మన్ రాజుర సత్యం, రాంచందర్ తదితరులున్నారు.

శిక్షణ సర్టిఫికెట్లు అందజేత..

నిర్మల్‌టౌన్: జిల్లాకేంద్రంలోని కురన్నపేట్ (చిక్కడపల్లి)లో నిర్మల్ తెలంగాణ ఎక్తా సోషల్ వెల్ఫేర్ సొసైటీ ఆధ్వర్యంలో ఇటీవల మహిళలకు ఉచిత టైలరింగ్‌పై శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. శనివారం జిల్లా కేంద్రంలోని సొసైటీ కార్యాలయంలో శిక్షణపూర్తి చేసిన వారికి మున్సిపల్ చైర్మన్ ఈశ్వర్ టైలరింగ్ సర్టిఫికెట్లు అందజేశారు. శిక్షణ పొందిన మహిళలు స్వయంఉపాధి పొందేలా ప్రభుత్వం తరఫున సాయం అందిస్తామని పేర్కొన్నారు. కార్యక్రమంలో నిర్మల్ తెలంగాణ సోషల్ వెల్ఫేర్ సొసైటీ గౌరవ అధ్యక్షుడు హబీబ్ జిలాని, అధ్యక్షుడు షేక్ ముజాహిద్, అలన్సర్ ఎడ్యుకేషన్ సొసైటీ అధ్యక్షుడు ఇఫ్తేకర్ తదితరులు పాల్గొన్నారు.

నిర్మల్‌టౌన్:పేదప్రజల ఆరోగ్య పరిరక్షణకు వైద్య శిబిరాలు ఏర్పాటు చేయడం అభినందనీయమని మున్సిపల్ చైర్మన్ ఈశ్వర్ అన్నారు. శనివారం జిల్లా కేంద్రంలోని సోఫినగర్ కాలనీలో హ్యాండ్ ఆఫ్ హోప్ హైదరాబాద్ వారి ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ఉచిత వైద్యశిబిరాన్ని ఆయన ప్రారంభించారు. పలువురికి కంటి, దంత, బీపీ పరీక్షలు చేసి మందులు అందజేశారు. కార్యక్రమంలో డాక్టర్లు సుధక్క, దయానంద్, అధికారి విజయ్‌కుమార్, కౌన్సిలర్ అబ్దుల్ మతిన్, చిన్నయ్య, నర్సింహారావు, నగేశ్, సాయిబాబా తదితరులున్నారు.

నేడు సంస్థాగత ఎన్నికలపై సమీక్ష

ఖానాపూర్: జిల్లాకేంద్రంలోని మారుతిఇన్‌లో ఆదివారం జిల్లా సంస్థాగత ఎన్నికలపై సమీక్ష నిర్వహించనున్నట్లు బీజేపీ ఖానాపూర్ అసెంబ్లీ సభ్యత్వ నమోదు కన్వీనర్ ఆకుల శ్రీనివాస్ తెలి పారు. శనివారం పట్టణంలో విలేకరుల సమావేశంలో మాట్లాడారు. పార్టీ జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు అంజుకుమార్‌రెడ్డి, సామ రాజేశ్వర్‌రెడ్డి ఆధ్వర్యంలో నిర్వహించే సమావేశానికి రాష్ట్ర కార్యదర్శి, జిల్లా ఎన్నికల ఇన్‌చార్జి ప్రేమేందర్‌రెడ్డి, బీజేపీ శాసనసభాపక్ష నేత మహేశ్వర్‌రెడ్డి, ముథోల్ ఎమ్మెల్యే రామారావు పటేల్ హాజరవుతారని పేర్కొన్నారు. పార్టీ శ్రేణులతోపాటు శక్తి కేంద్ర ఇన్‌చార్జులు తదితరులు హాజరై సాధారణ మెంబర్‌షిప్, యాక్టివ్ మెంబర్‌షిప్ ఇతర వివరాలను అందించాలని కోరారు.

'జనాభా ప్రాతిపదికన రిజర్వేషన్లు పెంచాలి'

ఖానాపూర్: మాలలతోపాటు మాలల ఉపకులాల్లో వెనుకబడి ఉన్న గోసంగి వంటి కులాలకు పాలకులు అన్యాయం చేయాలని చూస్తే సహించేదిలేదని ఎస్సీ వర్గీకరణ వ్యతిరేక పోరాట కమిటీ నాయకులు అన్నారు. శనివారం పట్టణంలోని శివాజీనగర్ కాలనీలో ఉన్న గోసంగివాడలోని సంఘ భవనం వద్ద కమిటీ ఆధ్వర్యంలో నీలిరంగు జెండాను ఆవిష్కరించారు. జనాభా ప్రాతిపదికన రిజర్వేషన్లు పెంచాలని కోరారు. దాసరి శ్రీనివాస్, మొలుగూరి గంగరాజం, కూచన్‌పల్లి గంగాధర్, గంగేశ్, సతీశ్, రాజేశ్వర్, నాగరాజు, శ్యామ్ తదితరులున్నారు.


క్షేత్ర పర్యటనలో విద్యార్థులు



ఆయిల్‌పాం తోటలో విద్యార్థులు

దస్తురాబాద్: క్షేత్రస్థాయి పరిశీలనలో భాగంగా దస్తురాబాద్‌లోని ఆయిల్‌పాం తోటలను శనివారం జన్నారం మండలం కిష్టాపూర్ ఉన్నత పాఠశాల విద్యార్థులు సందర్శించారు. ఈసందర్భంగా ఏఈవో తిరుపతి విద్యార్థులకు ఆయిల్‌పాం సాగు, ప్రభుత్వం అందిస్తున్న రాయితీని వివరించారు. మనం ఏటా ఇతర ప్రాంతాల నుంచి దిగుమతి చేసుకుంటున్నామని తెలిపారు. ప్రధానోపాధ్యాయుడు జాడి మురళి, ఉపాధ్యాయులు బుచ్చి లింగయ్య, సుస్మిత, అశోక్, చంద్రకళ తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థులకు ఆర్థిక చేయూత



పాక్‌పట్లలో మాట్లాడుతున్న మహేందర్

సోన్: మండలంలోని పాక్‌పట్ల, మాదాపూర్ గ్రామాల ప్రభుత్వ ఉన్నత పాఠశాలల విద్యార్థులకు శనివారం ఉల్లాస్ ట్రస్ట్ ఆధ్వర్యంలో సీఎస్‌ఆర్ కార్పొరేట్ సోషల్ రెస్పాన్సిబిలిటీ కింద రూ.20 వేలు అందించారు. ప్రతిభ కనబరుస్తున్న రెండు పాఠశాలల్లోని 9వ, 10వ తరగతి విద్యార్థులకు ఒక్కొక్కరికి రూ.వెయ్యి చొప్పున అందజేశారు. ట్రస్ట్ మేనేజర్ మహేందర్‌రెడ్డి మాట్లాడుతూ వివిధ రంగాల్లో ప్రతిభ కనబరిచిన విద్యార్థులను ప్రోత్సహించడమే తమ ఉద్దేశమని పేర్కొన్నారు. కార్యక్రమంలో ఏడీపీ దీపక్‌రెడ్డి, ప్రధానోపాధ్యాయులు వెంకన్న, శ్రీనివాస్, ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

బీజేపీ నాయకుల సంబరాలు



నినాదాలు చేస్తున్న బీజేపీ నాయకులు, పక్కన ఎమ్మెల్యే రామారావు పటేల్

భైంసాటౌన్: మహారాష్ట్రలో మహాయతి కూటమి విజయం నేపథ్యంలో పట్టణంలో బీజేపీ నాయకులు సంబరాలు చేసుకున్నారు. శనివారం ఎస్‌ఎస్ కాటన్‌లో ఎమ్మెల్యే పి.రామారావు పటేల్ ఆధ్వర్యంలో నాయకులు, కార్యకర్తలు టపాసులు కాల్చి ఒకరికొకరు మిఠాయిలు తినిపించుకున్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ తెలంగాణలో హామీలు అమలు చేయని కాంగ్రెస్ ప్రభుత్వాన్ని మహారాష్ట్ర ప్రజలు విశ్వసించలేదన్నారు. సీఎం రేవంత్‌రెడ్డి ప్రచారం చేసిన అన్నిచోట్లా కాంగ్రెస్ ఓటమి చెందిందని పేర్కొన్నారు. ఇప్పటికైనా తెలంగాణ రాష్ట్ర ప్రజలకు ఇచ్చిన హామీలు కాంగ్రెస్ ప్రభుత్వం అమలు చేయాలని హితవు పలికారు. కార్యక్రమంలో భైంసా ఏఎంసీ మాజీ చైర్మన్ రాజేశ్ బాబు, బీజేపీ జిల్లా ఉపాధ్యక్షుడు తాలోడ్ శ్రీనివాస్, నాయకులు సోలంకి భీంరావు, శివాజీపటేల్, బాజీరావ్ పటేల్, వెంగళ్రావు, కౌన్సిలర్లు, మాజీ సర్పంచ్‌లు, మాజీ ఎంపీటీసీలు తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా ఎన్‌సీసీ దినోత్సవం



కడెంలో సర్టిఫికెట్లతో ఎన్‌సీసీ కేడెట్లు

కడెం: మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో శనివారం 77వ ఎన్‌సీసీ ఆవిర్భావ వేడుకలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఎన్‌సీసీ కేడెట్లు ర్యాలీ నిర్వహించి పాఠశాల ఆవరణలో శ్రమదానం చేశారు. ఆదిలాబాద్‌లో ఇటీవల జరిగిన శిక్షణ శిబిరంలో పాల్గొన్న ద్వితీయ సంవత్సర ఎన్‌సీసీ కేడెట్లకు సర్టిఫికెట్లు ప్రదానం చేశారు. కార్యక్రమంలో హెచ్‌ఎం శ్రీనివాస్‌రెడ్డి, ఎన్‌సీసీ అధికారి వినోద్‌కుమార్, పీడీ వెంకటరమణ తదితరులు ఉన్నారు.

నర్సాపూర్(జి): మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో శనివారం ఎన్‌సీసీ దినోత్సవం నిర్వహించారు. ఈసందర్భంగా ఎన్‌సీసీ కేడెట్లకు 2కే రన్ నిర్వహించారు. ఇన్‌చార్జి హెచ్‌ఎం ఎస్.లక్ష్మారెడ్డి మాట్లాడుతూ దేశభక్తి, నాయకత్వ లక్షణాలు పెంపొందించుకోవడానికి ఎన్‌సీసీ శిక్షణ దోహదం చేస్తుందన్నారు. అనంతరం ఎన్‌సీసీ అధికారి సాయినాథ్‌ను సన్మానించారు. కార్యక్రమంలో పీడీ దేవేందర్, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

ప్రొసీడింగ్ కాపీ అందజేత



నాయకులకు ప్రొసీడింగ్ కాపీ అందజేస్తున్న మాజీ ఎమ్మెల్యే విఠల్ రెడ్డి

నర్సాపూర్(జి): మండలంలోని చాక్‌పల్లి గ్రామపంచాయతీకి రోడ్డు పనుల కోసం రూ.66లక్షలు మంజూరయ్యాయి. ఇందుకు సంబంధించిన ప్రొసీడింగ్ కాపీని శనివారం ముథోల్ మాజీ ఎమ్మెల్యే విఠల్ రెడ్డి దేగాంలోని తన నివాసంలో గ్రామస్తులకు అందజేశారు. సీఎం, ఇన్‌చార్జి మంత్రి సీతక్క, విఠల్‌రెడ్డిలకు చాక్‌పల్లి గ్రామస్తులు కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో మక్బుల్, గౌసొద్దీన్, అజీమ్ ఆసిఫ్, ప్రవీణ్ పాటిల్ ఉన్నారు.

కొనసాగుతున్న ఇంటింటి సర్వే



భైంసాలో సర్వే చేస్తున్న ఎన్యూమరేటర్లు

భైంసాటౌన్: పట్టణంలో సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వే కొనసాగుతోంది. శనివారం ఏపీనగర్‌లో ఎన్యూమరేటర్లు ఇంటింటికీ తిరుగుతూ కుటుంబసభ్యుల వివరాలు సేకరించారు. కౌన్సిలర్ చందూలాల్, తదితరులున్నారు.

బాసర: రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ఇంటింటి సర్వే కొనసాగుతోంది. శనివారం బాసరలో సిబ్బంది ఇంటింటికి వెళ్లి వివరాలు నమోదు చేసుకున్నారు. కారోబార్ వాసవి,కంప్యూటర్ ఆపరేటర్ అంతగిరి శ్రీనివాస్ తదితరులు ఉన్నారు.

ముసాయిదా ఓటరు జాబితా ప్రదర్శన



కుంటాలలో జాబితా పరిశీలిస్తున్న ఓటర్లు

నర్సాపూర్(జి): మండలకేంద్రంలోని జెడ్పీ ఉన్నత పాఠశాలలో ఏర్పాటు చేసిన పోలింగ్ కేంద్రంతోపాటు తహసీల్దార్ కార్యాలయంలో నోటీసు బోర్డులో పట్టభద్రుల ఎమ్మెల్సీ, ఉపాధ్యాయ ఎమ్మెల్సీల ముసాయిదా ఓటరు జాబితాను శనివారం ప్రదర్శించినట్లు తహసీల్దార్ శ్రీనివాస్ ఒక ప్రకటనలో తెలిపారు. 9 డిసెంబర్ 2024 వరకు అభ్యంతరాలు, సవరణ, ఓటరు నమోదుకు గడువు ఉందని.. అర్హులు సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

కుంటాలలో..

కుంటాల: కుంటాల పోలింగ్ కేంద్రంతోపాటు తహసీల్దార్ కార్యాలయంలో ఎమ్మెల్సీ, పట్టభద్రుల ముసాయిదా ఓటరు జాబితా శనివారం ప్రదర్శించినట్లు తహసీల్దార్, మండల నోడల్ అధికారి ఎజాజ్ అహ్మద్‌ఖాన్ పేర్కొన్నారు.

లోకేశ్వరం: మండలకేంద్రంలోని జెడ్పీ ఉన్నత పాఠశాలలో ఎమ్మెల్సీ ఓటరు జాబితాను ప్రదర్శించినట్లు తహసీల్దార్ మోతీరాం తెలిపారు. జాబితాలో మార్పులు, చేర్పులు ఉంటే సిబ్బందికి సమాచారం ఇవ్వాలని సూచించారు. ఓటరు నమోదుకు తహసీల్దార్ కార్యాలయంలో సంప్రదించాలన్నారు. వారి వెంట ఆర్‌ఐ లలిత ఉన్నారు.

బాధితులకు డీసీసీ అధ్యక్షుడి పరామర్శ



సోన్ : న్యూవెల్మల్‌లో పరామర్శిస్తున్న డీసీసీ అధ్యక్షుడు శ్రీహరిరావు

సోన్: మండలంలోని న్యూవెల్మల్‌లో గడ్డం స్వామి తల్లి గంగవ్వ ఇటీవల అనారోగ్యంతో మృతి చెందింది. శనివారం డీసీసీ అధ్యక్షుడు శ్రీహరిరావు, మార్కెట్ కమిటీ చైర్మన్ సామ భీమారెడ్డితో కలిసి గడ్డం స్వామి కుటుంబాన్ని పరామర్శించారు. కార్యక్రమంలో మధుకర్‌రెడ్డి, పాపాయి రాంరెడ్డి, నరేశ్, రొడ్డ రాజేశ్వర్, అమృత్‌రాజ్, పెద్దలక్ష్మణ్, గంగాధర్, మల్లయ్య, మౌలానా తదితరులు ఉన్నారు.

సారంగపూర్: మండలంలోని కౌట్ల(బి)లో సాదు రాంరెడ్డి తండ్రి మహేందర్‌రెడ్డి, స్వర్ణ గ్రామంలో సరుగు రాజ్‌కుమార్ తండ్రి లింగన్న ఇటీవల అనారోగ్యంతో మృతి చెందారు. బాధిత కుటుంబాలను శనివారం డీసీసీ అధ్యక్షుడు కూచాడి శ్రీహరిరావు, మాజీ జెడ్పీటీసీ పత్తిరెడ్డి రాజేశ్వర్‌రెడ్డి పరామర్శించారు. వారి వెంట ఏఎంసీ చైర్మన్ అబ్దుల్ హాదీ, విలాస్‌రావు, పోతారెడ్డి, నాగారావు, నాయకులు భీంరెడ్డి, మారుతి, రాజ్‌మహ్మద్, రవీందర్‌రెడ్డి, సురేందర్, సత్యపాల్‌రెడ్డి, ముక్తార్, నవీన్ రెడ్డి, భోజన్న, షఫీ తదితరులు ఉన్నారు.